# నిస్సీ జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

జనవరి - 2018 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


*Wish you a Happy New Year 2018*

2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ఇదిగో తలుపు నీ యెదుట తీసియుంచియున్నాను

"నీ క్రియలను నేనెరుగుదును, నీకున్న శక్తి కొంచెమై యుండినను నీవు నా వాక్యమును గైకొని నా నామమును ఎరుగననలేదు. ఇదిగో తలుపు నీ యెదుట తీసియుంచియున్నాను. దానిని ఎవడును వేయనేరడు (ప్రకటన 3:8)"

దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక! క్రీస్తునందు ప్రియపాఠకులందరికి నూతన సంవత్సర శుభాభివందనాలు తెలియజేయుచున్నాను.

ప్రియులారా నేను దేవుని సన్నిధిలో ఈ విధముగా ప్రార్థించడం ప్రారంభించాను. ప్రభువా 2017 సంవత్సరము మా జీవితములో గడచిపోవుచున్నది. ఇంకా కొన్నిరోజులల్లోనే 2018లో అడుగుపెట్టబోవుచున్నాము. సంవత్సరములు జరుగుతుండగా కార్యములను నూతన పరుస్తానని మా పితరులతో వాగ్దానం చేసారు. 2018 సంవత్సరములో మమ్ములను ప్రవేశపెట్టారు. ఈ నూతన సంవత్సరములో మమ్ములను ఏవిధంగా నడిపించాలని ఆశకలిగియున్నారు? మా యెడల నీ ఆలోచన ఏమిటి? మీరు మాతో చేసే నిబంధన ఏమిటి? మీరు మాకిచ్చే వాగ్దనమేమిటి? ఏవిధముగా మమ్ములను నడిపించాలను కుంటున్నారని దేవుని సన్నిధిలో ప్రార్థించగా, దేవుడు నాముందు ఈ వాక్యాభాగాన్ని ఉంచినారు. ఈ వాక్యము ద్వారా, ఈవాగ్దానం ద్వారా నేను మిమ్ములను 2018 సంవత్సరములో నడిపిస్తానని దేవుడు సెలవిచ్చారు.

**"ఇదిగో తలుపు నీ యెదుట తీసియుంచియున్నాను, దానిని యెవడును వేయనేరడు (ప్రకటన :38)"**

ప్రభువు అంటున్నాడు ఇదిగో తలుపు నీ యెదుట తీసియుంచియున్నాను. ఇంతకాలం తలుపులన్ని మూయబడి తలుపులు తెరువబడక అనేక రకాల శ్రమలు, పోరాటాలు, అప్పులు, అనారోగ్యము, దరిద్ర్యం, కరువు అనుభవిస్తూ,జీవితమంతా శాపముగా, నరకముతో కూడిన ప్రయానగా మన జీవితాలు సాగుతూవుంటేప్రభువు మనలను గమనించి ఇదిగో 2018 సంవత్సరములో మూయబడివున్న తలుపులు తెరుస్తున్నాను. ఈ సంవత్సరములో దేవుడు మన యెదుట తలుపులు తీసియుంచాడు. ఇంతకాలం మన జీవితములో దుష్టుడైన సాతానుడు మనం ఆశీర్వదించబడకుండా, మనం అభివృద్ధి చెందకుండా, ఆత్మీయకంగా ఎదగకుండా ఆర్థికముగా ఎదగకుండా అప్పులతో వ్యాధులతో దరిద్రముతో శాపముతో సాగిపోడానికి గల కారణమేమిటంటే జీవితములో తలుపులు మూయబడివున్నాయి. తలుపులు మూయబడ్డాయి గనుక దేవునియొద్దనుండి రావల్సిన ఆత్మ సంబంధమైన ఆశీర్వాదాలు భూసంబంధమైన ఆశీర్వాదాలు మన గృహాలలోనికి రాలేక ఆ దైవికమైన పరసంబంధమైన, భూసంబంధమైన దీవెనలు మనం రుచి చూడలేకపోతున్నాము. ఇందుకు గల కారణమేమిటంటే ద్వారము మూయబడివుంది. అయితే మన దేవుడు ఎవరో తెలుసా? తలుపులను తెరిచేవాడు ఆయనే, తలుపులను మూసేవాడు ఆయనే.

అయితే దేవుడు మనలను ప్రేమించి ఈ 2018సంవత్సరములో ఆయనే తలుపులు తీస్తున్నాడు. ఎటువంటి తలుపు ఆయన తీసాడు? మీకు ఒక సంగతి తెలుసా పరలోకానికి తలుపులు ఉన్నాయి. పాతాళానికి ఒక తలుపు వుంది. పరలోకపు తలుపు తీసాడా? పాతాళపు తలుపు తీసాడా? మనల్ని చూసి మనల్ని గమనించి ఏ తలుపు తీస్తున్నాడు? మనకొరకు పరసంబంధమైన భూసంబంధమైన ఆశీర్వాదాల తలుపు తీసాడు. మనకోసం ఎందుకు తీస్తున్నాడు? మనలో ఏమున్నదని తలుపు తీస్తున్నాడు? ఆయన కొరకు ఏం చేసామని తలుపు తీస్తున్నాడు? ఆయన తలుపు తీయడానికి కారణం ఏమిటి? కొన్ని విషయాలు మనం ధ్యానించుదాం.

ఒక వ్యక్తిని మీ ముందు వుంచుతాను అతనిపేరు యోసేపు. ఇతడు

యాకోబు యొక్క చిన్న కుమారుడు. అతడు తన అన్నలద్వారా ద్వేషింపబడినవాడు. చిన్న ప్రాయమునుండే తన అన్నలు తమ్ముడైన యోసేపుపై పగపట్టారు. అతనిని తమ్ముడు యోసేపు అని పిలువకుండా కలలు కనేవాడు అని అతనికి పేరు పెట్టి అతన్ని హేళన చేయడం ప్రారంభించారు. కారణమేమిటంటే ఈ యోసేపు చాలా పవిత్రముగా చాలా పరిశుద్దంగా జీవించేవాడు. అన్నలు త్రాగుతూవుంటే విచ్చల విడిగా ప్రవర్తిస్తూవుంటే, మాట్లాడుతుంటే తమ్ముడైనయోసేపు వారుచేసే క్రియలను ఓర్చుకునేవాడు కాదు, వాటి సమాచారం తన తండ్రికి చెప్పి వారిని మందలించేవాడు.అందువలన తమ్ముడైన యోసేపు అంటే సహోదరులందరికి ఒకలాంటి ద్వేషం, పగ. అయితే గమనించండి యోసేపు జీవితములో అనేక రకాలైన శ్రమలు శోధనలు ఎదుర్కొనవలసివచ్చింది. యోసేపు తన సొంత అన్నల ద్వారా డబ్బులకోసం అమ్మివేయబడ్డాడు. పరాయి దేశములో ఒక బానిసగా మారిపోయాడు. జైలులో వేయబడ్డాడు. అనేక రకాలైన నిందలు అవమానాలు బాధలు యోసేపు ఎదుర్కొన్నాడు. అయినా దేవుడు నాకు ఇలా ఎందుకు చేస్తున్నాడని, నాకు ఈ శ్రమలు ఎందుకు వచ్చాయి? నేను దర్శనాలు చూసేవాన్ని ఎన్నో అద్భుతమైన దర్శనాలు దేవుడు నాకు ఇచ్చాడు. నా పరిస్థితి ఎందుకు ఇంత ఘోరముగా మారింది? అని రాత్రిపగలు కుమిలిపోతున్నాడు కాని ఏరోజు దేవున్ని ధూషించలేదు. శ్రమల మధ్యలో ఇంకా మరెక్కువగా దేవునికి దగ్గరగా చేరినవాడు యోసేపు. యోసేపును తన తండ్రి దీవిస్తున్నాడు ఎలా దీవించాడంటే...

**"పైనుండి మింటి దీవెనలతోను క్రింద దాగియున్న అగాధ జలముల దీవెనలతోను స్తనముల దీవెనలతోను గర్భముల దీవెనలతోను నిన్ను దీవించు సర్వ శక్తుని దీవెనలవలనను అతని బాహుబలము దిట్టపరచబడును.(ఆది 49:24-25)**

యోసేపును తన తండ్రి దీవిస్తూ పైనుండి మింటి దీవెనలతో, క్రిందదాగియున్న భూసంబంధమైన దీవెనలతో దేవుడు నిన్ను దీవించునుగాక! అని యోసేపుకు తన తండ్రి ఇస్తున్న ఆశీర్వాదము. ఆకాశము దేనిని చూయిస్తుందంటే పరసంబంధమైన దీవెనలకు సూచనగా వుంది. భూమి దేనిని

చూయిస్తుందంటే భూసంబంధమైన దీవెనలకు, ఆశీర్వాదాలకు సూచనగా ఉంది. యోసేపును దీవించినట్లుగా మిగతా కుమారులను తండ్రి దీవించలేదు. యోసేపు నీకోసం ఆకాశం తెరువబడుతుంది. ఆకాశములో వున్న దీవెనలన్ని కూడా నీ తలమీదికి వస్తాయి. నీకోసం ద్వారం తెరువబడింది. యోసేపును తన తండ్రి దీవిస్తున్నాడు.

**"యోసేపును మోషే కూడా దీవిస్తున్నాడు. "యోసేపును గూర్చి ఇట్లనెను- ఆకాశ పరమార్థమువలన మంచువలన క్రింద దాగియున్న అగాధ జలములవలన సూర్యుని వలన కలుగు ఫలములోని శ్రేష్ఠ పదార్థముల వలన చంద్రుడు పుట్టించు శ్రేష్ఠ పధార్థమువలన పురాతన పర్వతముల శ్రేష్ఠపధార్థముల వలన సంపూర్ణముగా ఫలించు భూమికి కలిగిన శ్రేష్ఠ పధార్థములవలన యెహోవా అతని భూమిని దీవించును (ద్వితి 33:13)"**

అప్పటికి యోసేపు చనిపోయాడు. యోసేపుయొక్క గోత్రం ఇంకావున్నది. వారిపిల్లలను ఉద్దేశించి దైవజనుడైన మోషే ప్రవచనాత్మకంగా పలుకుతున్న మాటలు చూసారా! ఆకాశములో సూర్యునినుండి వచ్చే శ్రేష్ఠమైన దీవెనలు, చంద్రుని నుండివచ్చే శ్రేష్ఠమైన దీవెనలు, భూమిక్రిందవున్న అగాధజలముల అనగా ఖనిజాలు, లోహాలు, సర్వసంపదలు ఈ పరసంబంధమైన దీవెనలచేత యోసేపు తృప్తిపరచబడ్డాడు. కారణం దేవుడు యోసేపు నిమిత్తం ఆకాశపు తలుపులు తెరిచాడు. యోసేపు నిమిత్తం భూమియొక్క తలుపులు దేవుడు తెరిచాడు. ఒక ప్రక్క భూసంబంధమైన దీవెనలు మరో ప్రక్క పరసంబంధమైన దీవెనలు. భూసంబంధమైన దీవెనలు అనగా మంచి ఆరోగ్యం కలిగివుండడం, మంచి ఇల్లు, మంచి భార్య, మంచి భర్త, పిల్లలు, వాహనం, నివసించడానికి ఇల్లు, సకల సంపదలు కలిగివుండడం ఈ లోక సంబంధమైనవన్ని భూసంబంధమైన ఆశీర్వాదాలు. పరసంబంధమైన ఆశీర్వాదం అనగా మారుమనస్సు కలిగివుండడం, బాప్తీస్మం పొందియుండడం, పరిశుద్ధాత్మను పొందియుండడం, వేరుబాటు జీవితం చేయడం, శ్రమల అనుభవాల మధ్యలో సంపూర్ణతలోనికి సాగిపోవడం, దైవిక స్వస్థత అనుభవాల్లో నిలిచియుండడం ఇవన్ని పరసంబంధమైన ఆశీర్వాదాలు. ఈ రెండు ఆశీర్వాదాలతో యోసేపు

ఆశీర్వదింపబడి, తన చరిత్రలో తిరుగులేని వ్యక్తిగా ఫరో తర్వాత ఫరోగా ఐగుప్తు దేశమును పరిపాలించినవాడు యోసేపు. యోసేపును దీవించిన దేవుడు ఈ 2018 సంవత్సరములో నిన్ను దీవించలేడా? నిన్ను ఆశీర్వదించలేడా? నీకోసం ఆకాశపు తలుపులు తెరువలేడా? నీకోసం భూమియొక్క తలుపులు తెరువలేడా? అందుకే ఆయన అంటున్నాడు **ఇదిగో తలుపులు తీసియుంచాను**. ఆయన తలుపు తీయడానికి కొన్ని ప్రత్యేకమైన కారణాలు వున్నాయి.

## నీ క్రియలను నేనెరుగుదును

క్రియలు అనగా పనులు. నేను నిన్ను చూసినప్పుడు నీ క్రియలు నా దృష్టికి యోగ్యమైన క్రియలుగా కనిపించాయి. నీ ప్రవర్తన యోగ్యమైన ప్రవర్తనగా కనిపించినది, నీ ప్రార్థనా, నీ భక్తి, నీ ఉపవాసం, నీ సత్‌ప్రవర్తన అన్నింటిని నేను చూసాను. నేను నిన్ను ఎరుగుదును. నీవు చేస్తున్న భక్తినేను ఎరుగుదును. నీవు చేస్తున్న ప్రార్థన నేను ఎరుగుదును. నీవు ఎవరో నాకు బాగాతెలుసు. అమ్మా! నీవెవరో నీ భర్తకు తెలియకపోయినా, నీవెవరో నీ భార్యాకు తెలియక పోయినా! పిల్లలారా మీరెవరో మీ తల్లిదండ్రులకు తెలియకపోయినా ప్రభువు అంటున్నాడు నిన్ను నేను ఎరిగియున్నాను. నీ క్రియలను ఆయన గమనిస్తున్నాడు. నీవు చేసే ప్రార్థన ఆయన అదృష్యంగావుండి గమనిస్తున్నాడు. నీ కన్నీటిని గమనిస్తున్నాడు. నీ పరిచర్యను అదృష్యంగా గమనిస్తున్నాడు. మనం ఆరాధించే యేసయ్య గుడ్డివాడుకాదు మనలను ఎరిగినవాడు.

జక్కయ్య త్వరగా చెట్టు దిగు. చెట్టుమీద కూర్చున్న జక్కయ్య అంటాడు. అరే నాపేరు ఎలా తెలిసింది? నా పేరు మీకెలా తెలిసింది? అడిగితే యేసయ్య అంటున్నాడు జక్కయ్య నీ దగ్గరకు నేను రాకముందే ఈ పట్టణములో అడుగుపెట్టకముందేఇదిగో నీవు నీ ఇంటినుండి బయలుదేరినప్పుడునీవు పొట్టివాడవైనందున నన్ను చూడాలని మేడిచెట్టు ఎక్కడం నేను ఎరుగుదును. నీ గుండెల్లో ఉన్న ఆశను నేను ఎరుగుదును. నీ జీవిత చరిత్రను నేను ఎరుగుదును.

అమ్మా సమరయస్త్రీ, దాహం అవుతుంది కాస్త మంచినీళ్లు ఇవ్వమని అడిగితే నీవు యూదుడవు నేను సమరయురాలిని మనకు అంటరానితనము ఉందికదా! ఎలా నీళ్లు అడుగుతున్నావు? అమ్మా! నిన్ను అడిగినవాడు ఎవరో తెలిస్తే ఆయన దగ్గరనే నీళ్లను అడుగుతావు. ఆయన ఇచ్చే నీళ్లు త్రాగితే మరల దప్పిగొనవు. మా పితరులకంటే గొప్పవాడవా? అబ్రహాము కంటే, ఇస్సాకు కంటే, యాకోబు కంటే గొప్పవాడవా? అని చర్చ ప్రారంభమయ్యింది. ఆ స్త్రీ ఇంతదూరం ఎండలో నేను రాకుండా ఆ నీళ్ళు నాకు ఇస్తే నా దాహం తీర్చుకుంటాను అని సమరయస్త్రీ అడిగితే ప్రభువు అంటున్నాడు ఇదిగో నీ భర్తను తీసుకొనిరా అని అన్నాడు. నాకు భర్తలేడని చెప్పింది. ఐతే నీకు ఐదుగురు భర్తలున్నారు ఇప్పుడు వున్నవాడు కూడ నీవాడు కాదు. అని చరిత్రంతా చెప్పితే ఆశ్చర్యపడిపోయి అయ్యా నా చరిత్ర అంతా చెప్పుతున్నావు అని కుండ అక్కడే వదిలిపెట్టి పట్టణములోనికి వెళ్లి ప్రజలను తీసుకొనివచ్చి ప్రజలను మార్చింది. ఆ సమరయస్త్రీని ఎరిగిన దేవుడు ఈ రోజునిన్ను ఎరుగును. మనలను ఎరుగును. నీవు కోపిష్టివాడవైతే కోపిష్టివానివని ఎరుగును. నీవు ప్రేమగలవానివైతే ప్రేమగలవానివని ఎరుగును. నీవు త్రాగుబోతువైతే త్రాగుబోతువని ఎరుగును, నీవు పరిశుద్ధుడివి అయితే పరిశుద్ధుడవని ఎరుగును. నీవు భక్తిపరుడవైతే భక్తిపరుడవని ఎరుగును. నీసమస్యలు ఆయన ఎరుగును. నీ శరీరములో వున్న వేదనలు తెలుసు, నీ కుటుంబములో వున్న బాధ ఆయనకు తెలుసు. ఈరోజు యేసుప్రభువు గురించి ఏమని అనుకుంటున్నావు? నీ చరిత్ర తెలియని గుడ్డివాడని అనుకుంటున్నావా? నీ కాల చక్రమంతా ఆయన ఎరుగును. ఇదిగో ఈ 2018సంవత్సరములో నీ భక్తిని చూసాను. నీ వైరాగ్యమును, నీ పరిశుద్ధతను చూసాను నిన్ను ఎరుగుదును. సినిమాలు చూసేవారికోసం తలుపులు తెరువలేదు. లోకసంబంధమైన కార్యాలు చేసేవారికోసం తలుపులు తెరువలేదు. ఆయనదృష్టికి ఎవరైతే యోగ్యులుగా కనిపిస్తారో వారినిమిత్తం ద్వారములు తెరుస్తాడు.

పరిశుద్ధ గ్రంథములో రూతు అనే విధవరాలు వుంది. యవనప్రాయములో భర్త చనిపోయాడు. భర్త యవనప్రాయములో చనిపోవడం

చాలా బాధకరమైన విషయమే. అలాంటి పరిస్థితుల మధ్యలో తన అత్తతో కలిసి బెత్లెహేముకు వచ్చింది. పొలానికి వెళ్ళి పరిగె ఏరుకుంటుంది. బెత్లెహేమునకు వచ్చిన తరువాత అత్తగారు నేను నీకు ఇన్ని సంవత్సరాలనుండి పరిచర్య చేస్తున్నాను కదా మరి మీ బంధువులలో స్నేహితులలో ఎవరైన యవనస్తుని చూసి నాకు వివాహం చేయకూడదా? అని రూతు అడగలేదు. పొలములో ఆమె పరిగె ఏరుతుంది. పొలం యొక్క యజమానియైన బోయాజు అనే వ్యక్తి పరిగె ఏరుకోవడానికి వచ్చిన రూతుతో అంటున్నాడు.

**"కాబట్టి నా కుమారి , భయపడకుము నీవు చెప్పినదంతయు నీకు చేసెదను. నీవు యోగ్యురాలవని నా జనులందరు ఎరుగుదురు. (రూతు 3 11)"**

రూతు యోగ్యురాలు ఆమె క్రియలు, మాటలు, ఆమె చూపులు అన్ని యోగ్యమైనవిగా ఉన్నాయి. కాబట్టి రూతును బోయాజు వివాహం చేసుకున్నాడు. ఈరోజు నీ క్రియలనుబట్టియే నీకు తీర్పుతీర్చబడుతుంది. నీ క్రియలు మంచివైన యెడల నీ క్రియలు దేవుని దృష్టికి యోగ్యమైన యెడల ఇదిగో బోయాజు రూతును వివాహం చేసుకున్నట్లుగా యేసుక్రీస్తు క్రొత్త నిబంధన సంఘమును వివాహం చేసుకుంటాడు.

## నీకున్న శక్తి కొంచెమై యుండినను

నీ దగ్గర బలము లేదు, నీ దగ్గర శక్తి కొంచెమే అయినా నేను మీ కోసం తలుపులు తెరుస్తున్నాను. ప్రియమైన దేవుని బిడ్డలారా! నీవు చిన్న వానివే కావచ్చు కొద్దివాడవే కావచ్చు, శక్తిలేని వాడవు, సమాజములో బలములేకపోవచ్చు నీకున్న కొద్దిశక్తితో ప్రభుకోసం ఏదైన చేయాలనే దాహం నీ గుండెల్లో మండడం నేను చూసాను. శక్తిలేకపోయినా దేవుని మీద ప్రేమవుంది. నాకు కొద్దిగా శక్తివుంది, నేనెందుకు దేవునిపని చేయడం! అని అందరిలాగే నేను వస్తాను నేను వెళ్ళిపోతాను అని అనుకోకుండా నీ శక్తికి మించిన పరిచర్య, ఉపవాసం, ప్రార్థనా కొనసాగిస్తున్నావు, నీ బంధువుల మధ్యలో స్నేహితుల మధ్యలో వారిని ఎదురించే శక్తి లేకపోయినా ప్రభువుకోసం వైరాగ్యముగా నిలబడ్డావు. అది

నేను చూసాను గనుక నీ కోసం తలుపులు తెరుస్తున్నాను. పరసంబంధమైన దీవెనలు, భూసంబంధమైన దీవెనలు కుమ్మరిస్తున్నాను. నీకున్న శక్తి కొంచెమైయుండినను భయపడకుండా ప్రభువును వెంబడించావు.

పాతనిబంధన కాలములో రాజైన ఆసా మీదికి శత్రువులు విస్తారముగా యుద్ధానికి వస్తే అయ్యా మేము దిక్కులేనివారము, మేము శక్తిలేనివారము, మేము అభాగ్యులము ఈ విస్తారమైన దండుమీదికి వెళ్లలేము యుద్ధంచేయలేము అని దేవుని సన్నిధిలో మొఱ్ఱపెట్టినప్పుడు. దేవుడే దిగివచ్చి యుద్దంచేసి తన ప్రజలకు జయంఇచ్చాడు. శక్తిలేనివారికి శక్తి ఇచ్చేవాడు ఆయన బలం లేనివారికి బలమునిచ్చువాడు ఆయనే. ఈరోజు నీకున్న కొద్ది శక్తితో నన్ను వెంబడించి సాక్ష్యార్ధంగా జీవించావు అయితే నీ వైరాగ్యాన్ని చూసిన నేను తలుపులు తీస్తున్నాను.

## నీవు నా వాక్యం విని గైకొని

నీవు నా వాక్యాన్ని చదివి, ధ్యానించి, దానిని పాతిపెట్టక విడిచిపెట్టక ఆ వాక్యాన్ని అనుసరించి దాన్ని గైకొన్నావు. నీకున్న శక్తి కొంచెమే అయినా నీవు నా వాక్యాన్ని గైకొన్నావు. ఈరోజు యేసయ్యకు వాక్యాన్ని గైకొనేవారే కావాలి. యేసయ్యే వాక్యము, వాక్యమే యేసయ్య. ఈ 2018 సంవత్సరములో నేను నీకు ఆశీర్వాదపు తలుపులు తెరిచాను ఇక నీకు ఆర్థిక దరిద్రత ఉండదు, శాపం నీకు ఉండదు, వ్యాధులు నీకు ఉండవు. క్యాన్సర్ నీకు ఉండదు. కారణం దేవుడు ఆశీర్వాదానికి ద్వారాలు తెరుస్తున్నాడు. వాక్యం గైకొనేవారంటే దేవునికి చాలా ఇష్టము.

**దేవుని వాక్యము విని దానిని గైకొనువారు మరి ధన్యులని చెప్పెను.(లూకా11 :28).**
దేవుని వాక్యం విని దానిని గైకొనువారు ధన్యులు. వాక్యాన్ని గైకొంటే నీవు ధన్యునిగా మారతావు. దేవుడు వ్రాసివుంచిన ఈ మాటలను నీవు గైకొనాలి. నీ విశ్వాస జీవితములో నీవు దేవుని మాటను గైకొంటున్నావా లేదా అనేది దేవుడు నిన్ను గమనిస్తాడు. నీవు దేవుని వాక్యాన్ని గైకొన్నప్పుడు ధన్యకరమైనజీవితమును చేయగలవు.

**"అతడు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాయందు విశ్వాసముంచినవాడు. అతని తరువాత వచ్చిన యూదా రాజులలోను, అతని పూర్వికులైన రాజులలోను అతనితో సమమైనవాడు ఒకడునులేడు. అతడు యెహోవాతో హత్తుకొని ఆయనను వెంబడించుటలో వెనుక తీయక ఆయన మోషేకు ఆజ్ఞాపించిన ఆజ్ఞలన్నిటిని గైకొనుచుండెను. కావున యెహోవా**

అతనికి తోడుగాఉండెను. తానువెళ్ళినచోటనెల్ల అతడు జయముపొందెను.(1 రాజులు 18 :5) "

దేవుడు మోషేకు ఆజ్ఞాపించిన ఆజ్ఞలన్నిటిని హిజ్కియా గైకొనుచుండెను. అందుకే హిజ్కియాను దేవుడు బహుగా ఆశీర్వదించాడు. సేవకుడు వచ్చి హిజ్కియాతో అంటున్నాడు రాజా నీవు చనిపోబోతున్నావు, నీ ఇల్లు చక్కబెట్టుకో అని అన్నాడు. హిజ్కియా గోడతట్టు తిరిగి కన్నీటితో ప్రార్ధన చేసాడు. ప్రభువా నన్ను జ్ఞాపకం చేసుకో, నీ ఆజ్ఞలను నేను గైకొని పూర్ణహృదయముతో నిన్ను వెంబడించాను. అని ఎప్పుడైతే ప్రార్ధన చేసాడో వెంటనే దేవుని వాక్కు సేవకుని దగ్గరకువచ్చి అతని వద్దకువెళ్ళి అతని ఆయుష్షును 15 సంవత్సరాలు పొడిగిస్తున్నానని తెలియజేసాడు.

ప్రియమైన దైవజనాంగమా! నీవు దేవుని వాక్యాన్ని గైకొనేవానివైతే ఏ మరణము నిన్ను ఏమిచేయలేదు. గనుక వాక్యం చదివి వాక్యమును గైకొనేవారముగా వుండాలి. వాక్యం చదువకుండా ఇంటర్‌నెట్ చదువు ఎక్కువైపోయింది. బైబిల్ తెరిచేది లేదు, చదివేది లేదు కాని సెల్‌ఫోన్ మాత్రం 24 గం॥లు చదవడమే. చాలామంటి వాట్సాప్, ఫేస్‌బుక్ వాటివెంటే తిరుగుతున్నారు. ఎంతో మంది ప్రజలు వారిజీవితాలను వీటిద్వారా పాడుచేసుకుంటున్నారు. ఎందుకంటే వాటిద్వారా కన్పించేది సాతాను ఫేస్ (ముఖము) యేసయ్య ఫేస్ కాదు. యేసయ్యముఖం చూసినవాడు బ్రతుకుతాడు.. మనందరం యేసయ్యనే స్నేహితునిగా తండ్రిగా చేసుకొందుముగాక. అలాంటి అనుభవాలలో నీవు నడవగలుగుతే నీ యెదుట తలుపులు తెరువబడతాయి. నీ భవిష్యత్ దీవెనకరంగా మారుతుంది. నీ చరిత్ర తిరుగవేయబడి ప్రజల మధ్యలో నీవు ఘనపరచబడతావు.

## నా నామమును ఎరుగననలేదు

అందరికి ఎక్కడికివెళ్ళినా, బందువుల దగ్గరకు వెళ్ళినా, కాలేజికివెళ్ళినా ఏస్థలానికి నీవు వెళ్ళినా నేను దేవుని బిడ్డను అని సాక్షిగా నీవు జీవిస్తున్నావు గనుక నీ యెదుట దేవుడు తలుపులు తెరిచాడు. కొందరు ఆవిధముగాకాదు నేను ఫలాని కులానికి చెందినవాడను, ఫలాని జాతికి చెందినవాడను, ఫలాని రంగుమాది అని చెప్పుతుంటారు. నీ కులం నిన్ను రక్షించలేదు, నీ జాతి నిన్ను

రక్షించలేదు. యేసయ్యే నీ కోసం తనరక్తాన్ని ధారపోసి నిన్ను రక్షించాడు. ఈ ఫిలదెల్ఫియాలో ఉన్న సంఘము అంటుంది మేము క్రైస్తవులం, మేము యేసును అంగీకరించిన వారము, ఆయనను వెంబడించే వారము అని సాక్ష్యం పలుకుతుంది. మనం ఆయన నామమును ఎరిగిన వారము గనుక ప్రజల మధ్యలో ఆయన నామమును ఒప్పుకోవాలి. అప్పుడు నీ యెదుట ద్వారము తెరువబడుతుంది. ఇప్పటివరకు నీవు సంవత్సరమంతా ఒప్పుకున్నావు గనుక తలుపులు తీసాడు. ప్రభుత్వం వారు ప్రవేశపెట్టే పథకాలకోసం చాలామంది దేవున్ని ఒప్పుకోరు. కాని నీవు ఆరాధించే యేసు ప్రభుత్వంవారు ఇచ్చే లోకసంబంధమైన వస్తువులన్నిటికన్నా గొప్పవాడు. ఆయనను కలిగిన వారికి సమస్త అక్కరలు తీర్చుటకు శక్తిగలవాడు. ఆయన నామమును ఎరిగిన వ్యక్తిగా ప్రజల మధ్యలో ఎప్పుడైతే సాక్ష్యం పంచుతావో అప్పుడు చూడు నీ భూమి నీకు నూరంతల పంటనిస్తుంది. నీ మీద ఆకాశంతెరువబడి పరసంబంధమైన, భూసంబంధమైన దీవెనలు నీ మీదికి వస్తాయి. తెరువబడిన తలుపులలోనుండి దైవికసంబంధమైన ఆశీర్వాదాలన్ని మనకొరకు దిగివచ్చును గాక! ఆమెన్, దేవుడు మిమ్ములను దీవించును గాక!!

# సేవకుల సదస్సు

**ప్రతి నెల మూడవ సోమవారము**

**నిస్సీ ప్రార్ధనా మందిరము (నిర్మల్) లో జరుగుతుంది**

## దైవ సేవకులందరికి మా ప్రేమపూర్వక ఆహ్వానము

సమయం : ఉదయం 10 గం॥నుండి మధ్యాహ్నం 2 గం॥ల వరకు

గమనిక

- **ఈపత్రిక మీకు ఆశీర్వాదకరముగా ఉన్నట్లయితే ఇతరులకు పరిచయం చేయండి.**
- **మీ యొక్క సంవత్సరపు చందాను రెన్యూవల్ చేయగలరు**
- **మీ అడ్రస్‌ను ఈ మొబైల్ నంబర్‌కు 9390011485 - S.M.S చేసినచో మీకు పత్రిక పంపించబడును.**
- **లేదా మీ ఈమేయిల్ ఐడి (E Mail ID) పంపినచో మీకు మేయిల్ చేయబడును.**

**ఈ పరిచర్య నిమిత్తం కానుకలను, చెక్కులను, డిడిలను ఈ అడ్రస్సుకు పంపగలరు**

M.Jayaraju
SBI-Bank Branch: Nirmal
**A/c No: 31665876753 IFSC Code: SBIN0006405**

# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా
7. స్తోత్రార్పణ



## మా పుస్తక ప్రచురణలు

1. క్రైస్తవ కుటుంబం
2. నిస్సీ వర్తమానాలు
3. బ్రతుకు బ్రతుకుగా మారుట
4. ఆశీర్వదించబడిన గృహము (NEW)

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. దేవుని ఆత్మను నెమ్మది పరచుట
14. పైకి లేపు వాడు
15. క్షిత్రీము లోయ 1
16. క్షిత్రీము లోయ 2
17. యాకోబులో వంకరతనము లేదు
18. యాకోబు
19. బలవంతులుగా మార్చే దేవుడు
20. మీరు దేవుని వ్యవసాయమునైయున్నారు

## ప్రసంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2. పరిశుద్ధత గుర్చి దర్శనము
3. రమ్యమైన గుడారము
4. దహించు అగ్ని
5. ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీనమనస్సుతో చేసిన ప్రార్ధన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని , పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉధ్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయభీజము అక్షయ భీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21. జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం.
మా అడ్రస్ ...

**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal-dist. 504106**
**Phone:08734-240147, 9390011485**

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2017-19
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీనగర్, నిర్మల్ 504106

ఫోన్ : 08734-240147, 9390011485

Website: www.nissiministries.co.in

Email ID: nissi.jayadwajamu@gmail.com

**Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6 Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Edited & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6 Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Printed at: Nissi Printing Press, Shastrinagar, Nirmal**